వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 08 జూలై 2023

## ఆపదలో ఉన్న మహిళలకు ఆపన్న హస్తం వన్‌స్టాప్ సెంటర్ (సఖి) - ఒకే చోట అనేక సేవలు

కడప లీగల్, జులై 7, ప్రభాతవార్త:

కడప నగరం రిమ్స్ ఆవరణలో ఉన్న వన్‌స్టాప్ సెంటర్ (సఖీ) కేంద్రాన్ని శుక్రవారం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జీ శ్రీమతి కవిత సందర్శించారు. ఆపదలో ఉన్న మహిళలు వన్‌స్టాప్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఒకే చోట అనేక సేవలు కలవని ఆమె తెలిపారు. పోలీస్ సహాయం, మానసిక సలహాలు, వీడియో కాన్ఫరెన్సు, వైద్య సదుపాయం, తాత్కాలిక ఆశ్రయం వంటి సేవలు ఉన్నాయన్నారు. గృహ హింస, అత్యాచారాలు, లైంగిక వేధింపులు, యాసిడ్ దాడులు, మహిళల అక్రమ రవాణా, బాలలపై లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, కిడ్నాప్‌లు, సైబర్ నేరాలు, వరకట్న వేధింపులు, వరకట్న మరణాలు వంటి సందర్భాలలో మహిళలు సంప్రదించవచ్చన్నారు. ఉచిత న్యాయ సహాయం, లీగల్ సర్వీసెస్ అథారిటీ చట్టం గురించి వివరించారు. మహిళలు 181 ఉమెన్ హెల్ప్‌లైన్, 1098 చైల్డ్ హెల్ప్‌లైన్, 100 పోలీసు హెల్ప్‌లైన్ తదితర టోల్ ఫ్రీ నెంబర్లపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వన్‌స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ అశ్విని, సిబ్బంది పాల్గొన్నారు.

## దుత్తలూరులో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం



జమ్మలమడుగు, జులై 7, ప్రభాతవార్త:

జమ్మలమడుగు మండలం దుత్తలూరు గ్రామంలో శుక్రవారం భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని జమ్మలమడుగు తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మొదట దస్తగిరి స్వామి, రాములవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ అపద్దపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తున్న జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని కోరారు. ఈ ప్రభుత్వంలో అన్ని రకాల ఛార్జీలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారన్నారు. తమ ప్రభుత్వం వస్తే మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణమన్నారు. కుటుంబానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేయడం జరుగుతుందని వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, నవనీశ్వర్‌రెడ్డి, భూమిరెడ్డి నారాయణరెడ్డి, ప్రసాదరెడ్డి, బాల పుల్లారెడ్డి, శ్రీనువాసులు, రహీం, కృష్ణ, ఉదయ్‌కుమార్‌రెడ్డి, వెంకటయ్య, శేఖర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, సుబ్బరాయుడు, శాంసన్, మల్లికార్జున, శాంతయ్య, జమ్మలమడుగు మండలం, టౌన్ తెదేపా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

### మరొకరికి గాయాలు



దువ్వూరు, జులై 7, ప్రభాతవార్త:

మండలంలోని కడప-కర్నూలు జాతీయ రహదారిపై బయనపల్లె వద్ద శుక్ర వారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో నాగబ్రహ్మం(28) అనే యువకుడు మర ణించగా పోలురాజు అనే వ్యక్తికి గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి. మైదుకూరు నుంచి నాగబ్రహ్మం, పోలురాజులు ద్విచక్ర వాహనంలో వస్తుండగా అతివేగంగా టిప్పర్ ఢీకొంది. దీంతో బ్రహ్మంగారిమఠం మండలం నరసన్నపల్లెకు చెందిన నాగబ్రహ్మం అక్కడికక్కడే మృతి చెందాడు. అతనితో పాటు వస్తున్న పోలురాజుకు తీవ్ర గాయాలయ్యాయి. ఇతని పరిస్థితి కూడా ఆందోళన కరంగా ఉన్నట్లు బంధువులు తెలిపారు మైదుకూరు మండలం నంద్యాలంపేటకు చెందిన యువకుడిగా గుర్తించారు. ఇతను గ్రామ సచివాలయంలో గ్రామ రెవెన్యూ అధికారిగా పనిచేస్తున్నాడు. ఇతను దువ్వూరు మండలంలోని మీర్‌జగాన్‌పల్లెకు వస్తూ రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. సంఘటనా స్థలాన్ని దువ్వూరు పోలీసులు పరిశీలించారు. పోలురాజును చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలించారు.

## సమిష్టిగా పనిచేస్తే రైల్వేకోడూరులో విజయం తథ్యం

### అభ్యర్థి ఎంపికపై అధినేత అభిప్రాయ సేకరణ

### 'కస్తూరి' ప్రతిపాదించిన అభ్యర్థి వైపే నేతల మొగ్గు

### అభ్యర్థి ఎంపికపై సర్వే కోరిన బత్యాల

### రైల్వేకోడూరు అభ్యర్థిగా 'రేవతి' వైపు మొగ్గు



విజయవాడలో రైల్వేకోడూరు నియోజకవర్గ నేతలతో సమావేశమైన తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు

రాజంపేట అర్బన్, జులై 7 ప్రభాతవార్త

రైల్వేకోడూరు నియోజకవర్గంలో విభేదాలు విడనాడి సమిష్టిగా పనిచేస్తే తెలుగుదేశంపార్టీ తప్పక విజయం సాధిస్తుందని పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ధీమా వ్యక్తం చేశారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి అభ్యర్థిని గెలిపించుకురావాలని కోరారు. నియోజకవర్గంలో పరిస్థితులను నేతలను అడిగి తెలుసుకున్నారు. విజయవాడలో శనివారం రైల్వేకోడూరు నియోజకవర్గ నేతలతో చంద్రబాబునాయుడు సమావేశమయ్యారు. పార్టీ జిల్లా అధ్యక్షులు ఆర్.శ్రీనివాసులరెడ్డి, రైల్వేకోడూరు ఇన్‌ఛార్జి కస్తూరి విశ్వనాథ్‌నాయుడు, మాజీ ఎంఎల్‌సి బత్యాల చెంగల్‌రాయుడు, రైల్వేకోడూరు, చిట్వేలి, పెనగలూరు, ఓబులవారిపల్లె, పుల్లంపేటలకు చెందిన పార్టీ నాయకులు కెకె చౌదరి, నాయుడోరి రమణ, ఆరె సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ఆయా మండలాల పరిస్థితులను బాబు అడిగి తెలుసుకున్నారు. కొత్తగా పార్టీలో చేరే నేతల గురించి ఎక్కడా ప్రస్తావన జరగలేదని తెలుస్తోంది. పార్టీ వద్ద నిఘా వర్గాల ద్వారా సేకరించిన సమాచారాన్ని పార్టీ నాయకులతో బాబు షేర్ చేసుకున్నారు. గత ఎన్నికల్లో పోటీచేసిన పంతగాని నరసింహప్రసాద్‌ను పార్టీశ్రేణులు అభ్యర్థిగా వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొన్నారు. అనితా దీప్తి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నా ఆశించిన స్థాయిలో గ్రాఫ్ లేదని పేర్కొన్నారు. ఎన్ఆర్ఐ రేవతి అభ్యర్థిత్వాన్ని పార్టీ అసెంబ్లి ఇన్‌ఛార్జి కస్తూరి విశ్వనాథ్ నాయుడు ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. బత్యాల సాయి అనే అభ్యర్థిని ప్రతిపాదించినట్లు సమాచారం. అభ్యర్థుల పేర్లను, వారి స్థితిగతులను చంద్రబాబు వద్ద ఉన్న సమాచారం మేరకు పార్టీ నాయకులకు వివరించినట్లు తెలుస్తోంది. 5 మండలాల పార్టీ అధ్యక్షులు విశ్వనాథ్‌నాయుడు ప్రతిపాదించిన అభ్యర్థినే ఖరారు చేయాలని ఏకాభిప్రాయం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. పరిశీలనలో ఉన్న వారిపై సర్వే చేయించాలని బత్యాల పార్టీ అధినేతను కోరినట్లు తెలుస్తోంది. ఈ ప్రతిపాదన పట్ల బాబు ఎలాంటి స్పందన వ్యక్తం చేయలేదని సమాచారం. ఏది ఏమైనా రైల్వేకోడూరు పార్టీ అభ్యర్థిగా ఎన్ఆర్ఐ రేవతి వైపే ఎక్కువ మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె కెనడాలో ఉంటున్నట్లు తెలిసింది.

## ప్రతిపక్షాలు ఓర్వలేకనే జగనన్న సురక్ష కార్యక్రమంపై విమర్శలు

### ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి



ఊటుకూరు సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

రాజంపేట అర్బన్, జులై 7 ప్రభాతవార్త

వైకాపా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇప్పటికే 99 శాతం అమలు చేసిందని, జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఆ ఒక్క శాతం కూడా ప్రజల సమస్యలు తీర్చేందుకే ప్రయత్నాలు చేస్తుంటే ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. జగన్ సర్కార్‌కు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకనే అవాక్కులు చవాక్కులు పేలుతున్నారని మండిపడ్డారు. శనివారం జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా కూచివారిపల్లె, ఊటుకూరు పంచాయతిల్లో ఏర్పాటు చేసిన సభల్లో ఆయన మాట్లాడారు. 11 రకాల సేవలను దరఖాస్తు చేసిన కొన్ని గంటల్లోనే అందజేస్తున్న ఘనత సచివాలయ వ్యవస్థతోనే సాధ్యపడుతుందన్నారు. ఇలా సచివాలయ వ్యవస్థతో ప్రజల వద్దకు పాలన చేరువవుతుంటే ఈ వ్యవస్థను తెలుగుదేశంపార్టీ విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. అనంతరం జడ్‌పి ఛైర్మన్ అమర్‌నాథ్‌రెడ్డితో కలిసి అర్హులైన లబ్దిదారులకు పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశిల్దారు సుబ్రమణ్యంరెడ్డి, వైకాపా నేతలు కిషోర్, బొల్లినేని రామ్మోహన్, దాసరి పెంచలయ్య, దండు గోపి, పృద్ధీపరెడ్డి, శ్రీనివాసరాజు, నాగా శేఖర్‌రెడ్డి, ఊటుకూరు సర్పంచ్ లక్ష్మీనరసయ్య, వెలకచర్ల గంగిరెడ్డి, బొల్లినేని రామ్మోహన్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో యువకుడు అరెస్ట్



రైల్వేకోడూరు రూరల్, జులై 7 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని మాధవరంపోడు గ్రామంలో కొన్ని నెలల క్రితం భూతగాదాల విషయంలో అదే గ్రామానికి చెందిన వరుసకు అన్నగా ఉన్న వ్యక్తిని కిరాతకంగా కొట్టడంతో తలకు తీవ్రమైన దెబ్బ తగలడంతో తీవ్రంగా రక్త స్రావం కావడంతో హుటాహుటిన అత్యవసర చికిత్స నిమిత్తం తిరుపతికి తరలించగా అక్కడ బాధితుడు చికిత్స పొందుతూ కోమాలోకి వెళ్లి చనిపోయినట్లు రైల్వేకోడూరు ఎస్ఐ మోహన్‌కుమార్‌గౌడ్ విలేకరులకు తెలిపారు. గత కొంతకాలంగా ఎన్నోమార్లు హత్యా నిందితుడిని అరెస్ట్ చేయాలనే ప్రయత్నంలో కన్నుగప్పి తిరుగుతున్న సందర్భంలో ఎట్టకేలకు వై.కోట క్రాస్‌రోడ్డులోని ప్రధాన రహదారి వద్ద నిందితుడు సుబ్రమణ్యరాజును అరెస్ట్ చేసి రాజంపేట సబ్‌జైలుకు తరలించినట్లు మోహన్‌కుమార్‌గౌడ్ తెలిపారు.

## జగనన్న సురక్షతో పేదలందరికీ రక్ష



గాలివీడు, జులై 7 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేస్తున్న జగనన్న సురక్షతో పేదలందరికీ రక్ష అని మండల జె.సి.ఎస్ కన్వీనర్ ఖాదర్ మోద్దీన్ అన్నారు. శుక్రవారం తూముకుంట గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసులు రెడ్డి, మండల జె.ఏ.సి కన్వీనర్ నల్లాబత్తుని వెంకట రెడ్డి,ఎంపీటీసీ షాన్ వాజ్, సచివాలయ కన్వీనర్ లు ఆంజనేయ రెడ్డి,ధర్మా రెడ్డి లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీల అతీతంగా ప్రజలు అందరూ సుభిక్షంగా ఉండాలనేదే జగనన్న సురక్ష కార్యక్రమ ముఖ్య ఉదేశ్య మన్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ మేలు చేసేందుకు జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు, గ్రామ స్వరాజ్యాన్ని సచివాలయాలతో ముఖ్యమంత్రి సాకారం చేశారని తద్వారా ప్రజల వద్దకే పాలన అందిస్తున్నారన్నారు. ఒకే కుటుంబంలో ఇద్దరికి 60 సంవత్సరాలు నిండి ఉండి ,భర్త కానీ, భార్య కానీ చనిపోయిన వారికి సింగిల్ రేషన్ కార్డ్ చేసుకోవడానికి అవకాశం ఉందని, ఉమ్మడి కుటుంబ కార్డ్ నుంచి స్ప్లిట్ చేసుకోవచ్చు అన్నారు. ఒక కుటుంబం లోని వారు ఒకరు విదేశాలలో ఉన్నా కూడా బయోమెట్రిక్ వేలు పెట్టకుండా కొత్త వారిని కార్డ్ లోనికి యాడ్ చేసుకునే అవకాశం ఉందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం జగనన్న సురక్ష పథకం ప్రవేశ పెట్టి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు, రేషన్ కార్డ్ షిఫ్టింగ్ తదితర వాటి కోసం ఇబ్బందులు పడుతున్న పేద ప్రజలకు పూర్తి స్థాయిలో ఉచితంగా అందించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారన్నారు. దీని ద్వారా ప్రజలకు 11రకాల సేవలు ఉచితంగా అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఎంపిడిఓ శ్రీనివాసులు రెడ్డి,వైసీపీ నాయకులు ఆంజనేయులు రెడ్డి, శ్రీహరి నాయుడు, నాగ శేషారెడ్డి, రెడ్డెప్ప నాయుడు, పాపా సాహెబ్,డీలర్ ఇరగం రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ రమణా రెడ్డి, జమిల్ ఖాన్, నాగేంద్ర నాయుడు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మైదుకూరు రోడ్డును సుందరీకరిస్తాం

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, జులై 7 ప్రభాతవార్త :

మైదుకూరు రోడ్డును అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే రాచమల్ల శివప్రసాద్ రెడ్డి తెలిపారు. ప్రొద్దుటూరు పట్టణానికి తలమానికంగా ఉన్న మైదుకూరు రోడ్డును వెడల్పు చేసి, పుట్‌పాత్‌ను ఏర్పాటు చేసి, నీడ కొరకు ఈత చెట్లను పెంచుతామన్నారు. శుక్రవారం మున్సిపల్ అధికారులతో అన్వర్ హాలు దగ్గర నుంచి శ్రీనివాస్ నగర్ వరకు పరిశీలించారు. నాలుగు కోట్ల రూపాయలతో శివాలయం కూడలి నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ప్లాట్‌ఫాం పైన నడకదారి ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో, పురపాలక పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. అలాగే కొత్తపల్లి పంచాయతీలోని యూసుఫ్ నగర్‌లో నెలకొని ఉన్న సమస్యల పట్ల స్పందించారు. నేరుగా అక్కడికి వెళ్లి పరిశీలించి అక్కడ రోడ్డు ఇరువైపులా మురికి కాలువలు ఏర్పాటు చేయాలని అందుకు ప్రణాళి కలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, 26వ వార్డు ఇంచార్జ్ పాలగిరి ఖాజా, కాకర్ల నాగ శేషారెడ్డి పోరెడ్డి, నరసింహారెడ్డి, పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి బాబు, కోనేటి సునంద, పద్మశాలియ కార్పొరేషన్ చైర్మన్ జింక విజయలక్ష్మి, వల్లూరు నాగేంద్ర,మున్సిపల్ డీఈ దస్తగిరి, ప్రభాకర్, ఏఈ ఉమా. వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## పరిశ్రమల స్థాపనతోనే జిల్లా అభివృద్ధి

### జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్



రాయచోటి, జులై 7 ప్రభాతవార్త :

జిల్లా ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే పరిశ్రమల స్థాపన విరివిగా జరగాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ అన్నారు. శుక్రవారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్ లోని మినీ విసి హాల్లో 14 వ జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే వారికి అవసరమైన ప్రోత్సాహం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే వారికి సత్వరమే అనుమతులను ఇచ్చేవిధంగా కృషి చేయాలన్నారు. పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే వారికి బ్యాంకర్లు తగిన చర్యలు తీసుకోవాలని, ఋణాల మంజూరు త్వరితగతిన చేయాలనీ వారికి తెలిపారు. పరిశ్రమల స్థాపన కోసం వచ్చిన దరఖాస్తులు ఏ శాఖవద్దా పెండింగ్ ఉండకూడదని, నిర్ణీత కాలవ్యవధిలో వాటిని అనుమతించాలని స్పష్టం చేశారు. నిర్దేశిత లక్ష్యాల మేరకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. పరిశ్రమల పెట్టుబడి రాయితీలకు సంబంధించి 40 దరఖాస్తులు వచాయని, 4.2 కోట్ల రాయితీ, విద్యుత్ రాయితీలకు సంబంధించి 9 క్లైములకు గాను 10.3 లక్షల రాయితీ , పావలా వడ్డీ కింద 5 క్లైములకు గాను 4.5 లక్షల రాయితీ ఇవ్వడం జరిగిందని కమిటి వారు జే సి కి తెలిపారు. ఎపిఐఐసి క్రింద వచ్చిన 12 బ్లాక్ కేటాయింపుల దరఖాస్తులకు గాను 11 దరఖాస్తులను కమిటీ వారు ఆమోదించారు. ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ ఉత్పత్తిదారులకు సంబంధించి, నిబంధనలను ఉల్లంఘించే వారిపై ఆహార భద్రత అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపల్ కమిషనర్ తగిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. భూమి రాయితీ కోసం వచ్చిన ఒక దరఖాస్తుకు సంబంధించి ఎస్‌సి అర్హత సర్టిఫికెట్‌ను కమిటీ ఆమోదం తెలిపింది. పిఎంఇజిపి కింద ముందుకు వచ్చే వారికి రుణాలు ఇచ్చేలా చూడాలన్నారు. ఖాది బోర్డు ఏ డి ని తర్వాతి సమావేశాలకు హాజరు కావాలని ఆదేశించారు. కొత్త పరిశ్రమ స్థాపన వల్ల జిల్లాకు టాక్సు ద్వారా వచ్చే రాబడి, కలిగే ఉపాధి, పెట్టుబడి, ఎగుమతి, దిగుమతి వంటి అంశాలను అధికారులు నిశితంగా పరిశీలించాలన్నారు. జగనన్న బడుగు వికాసం కింద పెండింగ్ దరఖాస్తులపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జె నాగరాజు, ఎస్పి డి సి ఎల్ ఈ ఈ చంద్రశేఖర్, జిల్లా అగ్నిమాపక అధికారి అనిల్ కుమార్, జిల్లా పంచాయతి అధికారి ధనలక్ష్మి, ఎపిఐఐసి జెడ్ ఎం, ఎఫ్ఐసి సి ఐ సమన్వయకర్త రామకృష్ణ, దళిత సంఘ సమన్వయకర్త రాజశేఖర్, ఎల్ డిఎం, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాధవరంలో తాగునీటి సమస్య పరిష్కరించండి



రాయచోటి, జులై 7 ప్రభాతవార్త :

అన్నమయ్య జిల్లా రాయచోటి మండలం మాధవరం పంచాయతీలో త్రాగునీటి సమస్య జటిలంగా ఉందని వెంటనే పరిష్కరించాలని గ్రామ ప్రజలు జగనన్న సురక్ష కార్యక్రమానికి హాజరైన అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. శుక్రవారం రాయచోటి మండల స్పెషల్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. మాధవరం కస్పానందు త్రాగునీటి సమస్య అధికంగా ఉండడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే పరిష్కరించాలని రాయచోటి ఎంపీడీవో మల్ రెడ్డికి ఎమ్మార్వో ప్రేమంత్ కుమార్‌లు అధికారులు ఆదేశించారు. వెంటనే కమిటీలు ఏర్పాటు చేసి త్రాగునీటి సమస్య ప్రతి ఇంటింటికి నీళ్లు వెళ్ళేటట్లు చూడాలని మండల స్పెషల్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి కింది స్థాయి అధికారులకు తెలిపారు. అదేవిధంగా మాధవరం కస్పానందు నీళ్లు పట్టుకునే సమయంలో మోటార్లు వేయకూడదని ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే క్రిమినల్ కేసులు పెట్టాలని ఆయన ఆదేశించారు. ప్రతి ఇంటింటికి నీటి సమస్య లేకుండా పరిష్కరించాలని మాధవరం పంచాయతీ కార్యదర్శి వాలంటీర్ల ద్వారా వెంటనే పరిష్కరించాలని తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో రెవెన్యూ సమస్యలు సర్టిఫికెట్లు ఇన్కమ్ క్యాస్ట్ నేటివిటీ తదితర సర్టిఫికెట్లు అప్పటికప్పుడే రాయచోటి తాసిల్దార్ హేమంత్ కుమార్ పరిష్కరించారు. మాజీ ఎంపీపీ పోలు సుబ్బారెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ ప్రభుత్వంలోని మాధవరం గ్రామంలో ప్రతి ఒక్కరికి పింఛన్లు జగనన్న గృహాలు రేషన్ కార్డులు ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా కుటుంబ సమస్యలు ప్రతి ఒక్కటి అర్హులైన అందరికీ న్యాయం చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, హౌసింగ్ రూరల్ ఏఈ రామ్మోహన్‌రెడ్డి, రాయచోటి మండల ఏపీఎం శ్రీనివాసరెడ్డి, మాధవరం సర్పంచ్ షేక్ పాహిద, సచివాలయం కార్యదర్శులు పి వెంకటరమణ, షేక్ సహజీయా, ఎంపీటీసీ విశ్వనాథ నాయుడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అందరికి సంక్షేమ పథకాలు అందించడానికే జగనన్న సురక్ష

### - మాజీ జడ్పీ వైస్ ఛైర్మెన్ దేవనాథరెడ్డి

చిన్నమండెం, జులై 7ప్రభాతవార్త:



అర్హతవున్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథ కాలను అందించడానికే జగనన్న సురక్ష పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్, వైకాపా మండల కన్వీనర్ దేవనాథరెడ్డి పేర్కొన్నారు. దానిని ప్రజలు సద్వినియోగం చేసుకుని లబ్ది పొందాలని తెలిపారు. శుక్రవారం మండలంలోని చిన్నమండెం-1, గ్రామ సచివాలయం, దేవగుడిపల్లి సచివాలయం నందు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముందుగా వాలంటీర్లు ప్రతి ఇంటిని సర్వే చేసి ఎవరైతే ఏ పథకానికైనా అర్హులై ఉండి సరైన సర్టిఫికెట్టు లేక వారు లబ్ది పొందలేదో అలాంటి వారికి ఈ కార్యక్రమంలో ఉచితంగా సర్టిఫికెట్లు అందచేయడం జరిగింది. ఈ క్యాక్రమంలో పలువురికి దేవనాథ చేతుల మీదుగా వివిధ పథకాల పత్రాలను అందజేశారు. అందులో భాగంగా చిన్నమండెం-1 గ్రామ సచివాలయం, దేవుగుడిపల్లి గ్రామ సచివాలయ పరిధిలో సుమారు 691 సర్టిఫికెట్లు జారీ చేశారు. అధికారులు ప్రజా ప్రతినిధులు శుక్రవారం జరిగిన కార్యక్రమంలో వీటన్నింటిని లబ్దిదారులకు అందించడం జరిగినది. ఈ కార్య క్రమానికి మండల ప్రత్యేక అధికారి (సురక్ష) కొండేపొగు అబ్షాలోము, తహశీల్దార్ శ్రీరాములు నాయక్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రహీం, డిప్యూటి తహశీల్దార్ శ్రీదర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపి టిసిలు, పంచాయతీ కార్యదర్శులు, గృహసారధులు, వాలంటీర్లు, సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.

## పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసమే జగనన్న సురక్ష కార్యక్రమం

### ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా



కడప, జులై 7 ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "జగనన్న సురక్ష" కార్యక్రమం ద్వారా పేద బడుగుబాలహీన వర్గాల ప్రజల ఇంటివద్దకే వెళ్లి సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేసి అభివృద్ధి, సంక్షేమ ఫలాల అందిస్తున్నారని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా అన్నారు. గురువారం కడప నగరంలోని 45, 32వ డివిజన్లలోని సచివాలయాల్లో.. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా.. ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి "జగనన్న సురక్ష" శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వీస్ రిక్వెస్ట్ స్పాట్ రిజిస్ట్రేషన్, దరఖాస్తుల పరిశీలన కౌంటర్లను ఆయన పరిశీలించి.. శిబిరానికి హాజరైన స్థానిక ప్రజలను పలకరించి ప్రభుత్వ సేవల గురించి అడిగారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజాద్ బాషా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి పేదవాడి సమస్యలను తెలుసుకొని రాష్ట్రంలో అర్హత ఉన్న ఏ ఒక్కరి నోటా కూడా.. ప్రభుత్వ పథకాల ఫలాలు అందలేదనే మాట రాకూడదని ప్రతిఒక్కరికి పథకాలు అందేందుకు అవినీతిరహిత, కుల, మత, ప్రాంతాలకు, పార్టీలకు అతీతంగా, పారదర్శకంగా వివక్షతకు తావివ్వకుండా చర్యలు తీసుకొని అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందించాలని అధికారులకు, స్థానిక ప్రజా ప్రతినిధులను ఆదేశించారని అన్నారు. అలాగే "జగనన్న సురక్ష" కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి.. ప్రభుత్వ పథకాలు, సేవలు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. గత వారం రోజులుగా జిల్లాలోని అన్ని సచివాలయాల పరిధిలో వాలంటీర్లు ఇంటింటి సర్వే చేసి.. అవసరమైన సేవలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించారన్నారు. వాటిని సచివాలయాల వారీగా "జగనన్న సురక్ష" శిబిరాల్లో పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఇందుకోసం తహసీల్దార్, ఎంపీడీవో ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయన్నారు. వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా, జగనన్న అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన.. ఇలా వివిధ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అప్జల్ ఖాన్, మార్కెట్ యార్డు చైర్మన్ బంగారు నాగయ్య, వైస్ ఛైర్మన్ ఇబ్రహీం మియా, స్థానిక కార్పొరేటర్లు అంకమ్మ, జఫ్రుల్లా, ఇతర కార్పొరేటర్లు షేక్ మహమ్మద్ షఫీ, నాయకులు నరపురెడ్డి సుబ్బారెడ్డి, తోట కృష్ణ, అహ్మద్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

### శివాలయం రోడ్డు పనులను

## ప్రారంభించిన ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి



బద్వేలు అర్బన్, జులై 7 ప్రభాతవార్త :

మున్సిపాలిటీ పరిధిలోని రూపంపేట శివాలయంకు పోవు రహదారికి శుక్రవారం ఎమ్మెల్సీ డీసీ గోవింద రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధి ధ్యేయంగా మున్సిపాలిటీ అభివృద్ధి కోసం 130 కోట్ల ప్రత్యేక నిధులతో మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో సిసి రోడ్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు, ఇప్పటికే 50 శాతం రోడ్లు పనులు పూర్తి చేసాము అన్నారు కొన్ని నెలల్లో మున్సి పాలిటీ పరిధిలో అన్ని వార్డులలో సిసి రోడ్లు డ్రైనేజీ కాలవలను పూర్తి చేసే విధంగా కృషి చేస్తామన్నారు, ముఖ్యంగా రూపరంపేట శివాలయం రోడ్లులో అనేకమంది ప్రజలు స్వామివారిని దర్శించుకునేందుకు వెళ్లడానికి జరుగుతుం దన్నారు. అక్కడ సరైన రహదారి లేదని అందుకోసం అక్కడ సిసి రోడ్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు, రూపరాము పేట శివాలయం సిసి రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కే,రమణారెడ్డి, సింగసాని శివయ్య, మున్సిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్‌రెడ్డి, కన్వీనర్ యద్దరెడ్డి, వైస్ చైర్మన్లు గోపాల్ స్వామి, సాయి కృష్ణ, సింగసాని రాజేష్, సగర కార్పొరేషన్ రమణమ్మ సీనయ్య, సరిటాల మౌలాలి, షఫీ వెంకటేశ్వర్లు, బిజ్జం రమణ, అనిల్ కుమార్ రాజు, శివాలయం చైర్మన్ యం, రఘురాం రెడ్డి, కౌన్సిలర్ దుద్దుకూరు సత్యనారాయణ గోపవరం ప్రభాకర్ రెడ్డి, గానుగపెంట రమేష్ బాబు పంగా చెన్న కృష్ణారెడ్డి కె, శేఖర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, గురు సాయి,దూల సుబ్బయ్య, సాంబ శివరెడ్డి, కృష్ణ, మున్సిపల్ కమిషనర్ కల్లూరు కృష్ణారెడ్డి, డిఈ సుమన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ అవినాష్



జమ్మలమడుగు, జులై 7, ప్రభాతవార్త: దేవగుడి గ్రామంలో ఇటీవల మరణించిన వైసీపీ సీనియర్ నాయ కులు సుబ్బరామిరెడ్డిని శుక్రవారం కడప ఎంపీ వైఎస్.అవినాష్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన సుబ్బరామిరెడ్డి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



జమ్మలమడుగు, జులై 7, ప్రభాతవార్త: 7, 8 వార్డులోని మాస్టర్ పాయింట్ వద్ద సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం జమ్మల మడుగు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష ద్వారా పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకొని ఏవైనా ఇబ్బంది ఉంటే వెంటనే పరిష్కా రం చేయడం జరుగుతుందన్నారు. జగనన్న సురక్ష ద్వారా 11 రకాల పత్రాలను అందజేయడం జరుగుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర యువజన కార్యదర్శి మలికిరెడ్డి హనుమంతరెడ్డి, పట్ట ణ అధ్యక్షులు పోరెడ్డి మహేశ్వరరెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్‌లు వేల్పుల శివమ్మ, సింగరయ్య, కౌన్సిలర్లు పొట్టిపాటి విజయ, శ్రీరాములు, చిన్న నాగన్న, సచివా లయ కన్వీనర్ కొండ ఉమాదేవి, కోఆప్షన్ సభ్యులు, వైసీపీ నాయకులు, కార్యకర్త లు, వైసీపీ అభిమానులు, సచివాలయ అధికారులు, వాలంటీర్లు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## సూరత్‌కోర్టు తీర్పుపై కాంగ్రెస్ నేతల నిరసన



కడప వైద్యవిభాగం, జులై 7, ప్రభాతవార్త: రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా సూరత్ కోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ ఏపీసీసీ సూచనల మేరకు కడప సిటీ విష్ణుప్రీతంరెడ్డి ఆధ్వర్యంలో ఎర్రముక్కపల్లె సర్కిల్ నందు నిరసన కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. ఇందు లో భాగంగా పార్టీ శ్రేణులు, కార్యకర్తలు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనం తరం విష్ణుప్రీతంరెడ్డి మాట్లాడుతూ దేశంలో వ్యవస్థలన్నీ ప్రదాని, హోంమంత్రి ఏ విదంగా నిర్వీర్యం చేస్తున్నారో అర్థమవుతోందన్నారు. దేశంలో నెహ్రూ కుటుంబానికి ఉన్న ఆధరణ తగ్గని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఏపీ గైనిక్ సొసైటీ రాష్ట్ర సదస్సు




కడప వైద్యవిభాగం, జులై 7, ప్రభాతవార్త: కడప నగరంలోని స్థానిక మానస కన్వెన్షన్ సెంటర్‌లో శుక్రవారం ఏపీ అబ్స్‌ట్రిక్స్ అండ్ గైనకాలజీ సొసైటీ 8వ వార్షిక కాన్ఫరెన్స్ ప్రారంభమైంది. సదస్సుకు రాష్ట్ర నలుమూలల నుంచి పెద్దఎత్తున గైనకాలజిస్ట్‌లు తరలివచ్చారు. ప్రముఖ మోడరేటర్ డా.సుదర్శన్ ఆంటినేటర్ స్కార్ రిపోర్టుపై ప్రసంగించారు. డా.గాయత్రి 1, 2వ ట్రైమెస్టర్ స్క్రీనింగ్ స్కాన్ రిపోర్టుపై ప్రసంగించారు. ప్రముఖ వక్త డా.చిన్మయి తదితరులు ప్రసంగించారు. శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కడప గైనిక్ సొసైటీ అధ్యక్షులు డా.యూరాశి పద్మలత, సెక్రటరీ డా.ప్రమో దరెడ్డిలు తెలిపారు. 8వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈనెల 9న వార్షిక సదస్సు ముగుస్తుం దన్నారు. శుక్రవారం ఉదయం 8 నుంచి రాత్రి వరకు పెద్ద ఎత్తున్న వర్క్‌షాప్ నిర్వహించినట్లు సూచించారు.

## కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి



జమ్మలమడుగు, జులై 7, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఉన్న కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరినీ ప్రభు త్వం పర్మినెంట్ చేయాలని సీఐటీయూ ప్రధాన కార్యదర్శి మనోహర్ డిమాండ్ చేశారు. సీఎం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలన్నారు. మున్సిపల్ కార్మికులకు రూ.26వేలు పెంచి పని భారం తగ్గించాలన్నారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.16వేలు, వీవోఏలను గౌరవ వేతనం పెంచా లన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు విజయ్‌కుమార్, దాసరి విజయ్, భాగ్యమ్మ, ఏసుదాసు, ఆదాము పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తులు 200 మామిడి చెట్లు నరికివేత



రామాపురం జులై 07, ప్రభాతవార్త మండలంలోని కల్పనాయిని చెరువు పంచాయతీ అగ్రహారంకు చెందిన కొండే రెడ్డెయ్య అనే రైతు పొలంలో 6 ఎకరాల్లో సాగుచేసిన రెండు వందల మామిడి చెట్లను గుర్తు తెలి యని వ్యక్తులు గురువారం రాత్రి నరికి వేసినట్లు బాధితుడు తెలిపారు. ఈ మామిడి చెట్లు రెండు సంవత్సరాలు నుంచి పెంచు కున్నమిని సుమారు రూ 5 లక్షల వరకు నష్టం వచ్చిందని బాధితుడు అన్నారు. 6 ఎకరాల్లో 200 మామిడి చెట్లను నాటామన్నారు వాటిని పూర్తిగా నరికి వేయడంతో బాధితుడు లబోదిబోమంటున్నాడు. ఇంకా 3 సంవత్సరా లలో కాపు కొచ్చే సమయానికి గుర్తు తెలియని వ్యక్తులు తమ మామిడి చెట్టును అన్ని నరికి వేశారని బాధితుడు తెలిపారు.సంబంధిత అధికారులు తమకు న్యాయం చేయాలని బాధితులు కోరారు.

## విద్యార్థులకు ప్లేట్లు, పాఠశాలకు సామాగ్రి వితరణ



మైదుకూరు జులై 07, ప్రభాతవార్త మైదుకూరు పట్టణం నందు గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం దాదాపు 5 వందల ప్లేట్లు పాఠశాలకు అవ సరమైన వస్తువులు అందచేశారు రాచమల్లు రవిశంకర్ రెడ్డి. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి74వ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం చేయడం జరిగిం దన్నారు. అనంతరం టీచర్లు విద్యార్థులు రవిశంకర్ రెడ్డి కి స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు.వై ఎస్ రాజశేఖర్ రెడ్డికి విద్యార్థులు ఉపాధ్యాయులు రెండు నిముషాలు మౌనం పాటించారు. రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ రాజ శేఖరుడి పాలనకు మించి జగనన్న నేడు నాడు -నేడు కింద పాఠశాలలను ఎంతో అభివృద్ధి చేశారని కొనియాడారు. ఆరోగ్యశ్రీ ,108 ,ఫీజు రీఎంబర్స్ మెంట్ పథకాలు నేటికీ ప్రజలకు ఎంతో ఆధరన నిస్తున్నాయని అన్నారు. అనంతరం విద్యార్థులకు ప్లేట్స్ స్వీట్లు, పాఠశాలకు ఫర్నిచర్ పంపిణీ చేశారు. పాఠశాల నాడు-నేడు కింద జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించారు. బాలి కల పాఠశాలలోని విద్యార్థులకు కూడా సహాయం చేయవలసినదిగా పాఠశాల ప్రదానోపాధ్యాయులు గంగాభవాని కోరగా ఆయన తప్పకుండ సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాలకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు సహా య సహకారం అందించాలని ఉపాధ్యాయులు కోరగా తప్పక చేస్తానని హామీ ఇచ్చారు రాచమల్లు రవిశంకర్ రెడ్డి. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధా నోపాధ్యాయురాలు రమాదేవి, బాలికల ప్రధానోపాధ్యాయురాలు గంగ భవాని ఉపాధ్యాయులు బాల గంగాధర్. సూర్యనారాయణ రెడ్డి.ఆనందరావు తదితర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పొడదుర్తిలో జగనన్న సురక్ష : జడ్పీటిసి



కమలాపురం, జులై 7, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం పేదల అభ్యున్నతి కోసమే అని సి.కె.దిన్నె జడ్పీటీసీ యువ నాయకుడు నరేన్ రామాంజులరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పొడదుర్తి గ్రామ పంచాయతీ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ అన్ని శాఖల అధికా రులతో పాటు ప్రజా ప్రతినిధులు కూడా ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్య లు పరిష్కరించాలన్నారు. ప్రజలకు సంబంధించిన 11 రకాల పత్రాలను ఉచితం గా అందజేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టి న ప్రతి సంక్షేమాన్ని వంద శాతం అమలు చేయడం జరిగిందన్నారు. ఆయన ఇచ్చిన హామీలను ఇప్పటికే 98శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఆయన పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆ గ్రామ నాయకులు శ్రీరాం రమణ, వైసీపీ నాయకులు మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉక్కు పరిశ్రమ నిర్మాణం వెంటనే ప్రారంభించాలి




కడప ఎడ్యుకేషన్, జులై 7, ప్రభాతవార్త: కడప ఉక్కు పరిశ్రమ నిర్మా ణ పనులు వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రాయలసీమ విద్యార్థి యువజన సంఘం (ఆర్ఎస్ వైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కన్నెలూరు శంకర్ డిమాండ్ చేశారు. కడప ఉక్కు పరిశ్రమ ను శంకుస్థాపనలు, భూమి పూజలతో సరిపెట్టి కడప జిల్లా ప్రజానీకం ఉక్కు పరిశ్రమ ఆశలను నెరవేర్చకుండా నిర్వీర్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కడప ఉక్కు పరిశ్రమ అంటే 3 పువ్వులు 6 కాయలు అనే సామెతగా 3 శంకుస్థాపనలు 6 భూమి పూజలు అన్నట్లుందన్నారు. ఉక్కు పరిశ్రమను పూర్తి చేస్తే జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రత్యక్షంగా 12వేలు, పరోక్షంగా లక్షకు పైగా ఉద్యోగాల ద్వారా ఉపాధి దొరికే అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో నగర కార్యదర్శులు శివ, నగర సహాయ కార్యదర్శి వినయ్, నగర ఉపాధ్యక్షుడు అజయ్, కార్తీక్, నాయకులు మధు, వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## 20టన్నులు టమోటాలు రైతుబజార్లకు సరఫరా

### మార్కెటింగ్‌శాఖ సెక్రటరి అభిలాష్



మదనపల్లె, జులై 7 ప్రభాతవార్త : మదనపల్లె టమోటా మార్కెట్ యార్డు నుంచి ప్రతి రోజూ 20టన్నులు టమోటాలను రైతు బజార్లకు సరఫరా చేయనున్నట్లు మార్కెటింగ్‌శాఖ సెక్రటరీ అభిలాష్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మార్కెట్ యార్డులో టమోటాకు అత్యధిక ధరలు ఉండడంలో ప్రభుత్వ సూచనల ప్రకారం విజయవాడ, గుంటూరు, విశాఖపట్ట ణం ప్రాంతాల్లోని రైతు బజార్లకు టమోటాలను కొనుగోలు చేసి సరఫరా చేయ డం జరుగుతుందన్నారు. రైతు బజారులో వినియోగదారులకు కిలో రూ.50లకే విక్రయించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే జాయింట్ డైరెక్టర్ రామాంజనే యులు, ఏడిఎం త్యాగరాజు మార్కెట్‌యార్డును పరిశీలించి రైతు బజారుకు టమోటాల సరఫరాపై సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు.

## ఎస్‌సి, ఎస్‌టిలకు సిఎం క్షమాపణ చెప్పాలి

### వీసీకే రాష్ట్ర నేత పిటిఎం శివప్రసాద్



మదనపల్లె, జులై 7 ప్రభాతవార్త : ఎస్‌సి, ఎస్‌టిలకు ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పిటిఎం శివప్రసాద్ డిమాండ్ చేశారు. శుక్రవారం వీసీకే పార్టీ కార్యాలయం నందు ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వైసిపిలో అధికార ప్రతినిది గా ఉంటూ ఎస్‌సి, ఎస్‌టిలపై ఫంచ్ ప్రభాకర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు బాధ్యత వహించి ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలన్నారు. రాష్ట్రంలో మోజర్టీ సామాజిక వర్గమైన ఎస్‌సి, ఎస్‌టిలపై అఘాయిత్యాలు రోజు రోజుకు అధికమవు తున్నా ముఖ్యమంత్రి, హోంమత్రి, ఉప ముఖ్యమంత్రులు స్పందించడం లేదన్నా రు. రాష్ట్రంలో 25శాతం ఎస్‌సి, ఎస్‌టి ఓటుబ్యాంకు కలిగి ఉన్నారన్నారు. 17న రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపట్టి ఎస్‌సి, ఎస్‌టిల సత్తా ఏమిటో చూపిస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్, శ్రీనివాసులు, మనోహర్‌రెడ్డి, రాయలసూర్య, సతీష్ పాల్గొన్నారు.

## 26వ వార్డులో మురికినీటి కాలువ నిర్మాణానికి భూమి పూజ



ప్రొద్దుటూరు జులై 07, ప్రభాతవార్త ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 26వ వార్డులో ఐదు లక్షల అంచనా వ్యయంతో మురుగునీటి కాలు వ నిర్మాణానికి ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ఇప్పటికే పట్టణంలో 93 కోట్లతో ప్రజలకు అవసరమైన మౌలిక వస తులు సిసి రోడ్లు మురుగునీటి కాలువల నిర్మాణాలను చేపట్టా మన్నారు. ము న్సిపల్ పరిధిలో ఏ వార్డులోనైనా సిసి రోడ్లు కానీ పారిశుద్ధ్య వ్యవస్థను పటిష్టప రిచేందుకు మురికినీటి కాలువల సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే ఆరు నెలల సమయంలోపల వాటిని పూర్తిచేసి సమస్యను పరిష్కరిస్తామన్నా రు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు 26వ వార్డు వైసిపి ఇన్చార్జ్ పాలగిరి ఖాజా వార్డు వైసిపి కార్యకర్తలు వెంకట్ మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## చంద్రబాబు సమక్షంలో వైసిపి నేతలు టిడిపిలో చేరిక



ప్రొద్దుటూరు జులై 07, ప్రభాతవార్త ప్రొద్దుటూరు పట్టణంలో వైసీపీలో కొనసాగుతున్న ప్రముఖ నాయకులు టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు సమక్షంలో టిడిపిలో చేరినట్లు టిడిపి శ్రేణులు తెలిపాయి. బుధవారం ఉదయం ప్రొద్దుటూరు నుండి ప్రవీణ్ ఆధ్వర్యంలో 109 వాహనా లలో టిడిపిలో చేరేందుకు మంగళగిరి చేరుకున్నారన్నారు. ప్రొద్దుటూరు మాజీ మున్సిపల్ చైర్మన్ పాణ్యం సావిత్రమ్మ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జెబి ఉల్లా, వార్డు కౌన్సిలర్ వైయస్ మహమూద్ గౌస్, వారి అనుచరులను చంద్ర బాబు తెలుగు దేశం పార్టీలో సాధరంగా స్వాగతించారు. టిడిపిలో చేరేందుకు అమరావతికి చేరుకున్న విధానంలో ప్రొద్దుటూరు రాష్ట్రానికి స్ఫూర్తినిచ్చిందన్నా రు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సైకో జగన్ ఇంటికి పంపించేందుకు సిద్ధం కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే వరద రాజు రెడ్డి, ప్రొద్దుటూరు ఇన్చార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు లింగా రెడ్డి, రాష్ట్ర నాయకుడు సురేష్ నాయుడులతో బలోపేతం అయిందని మైనా ర్టీల చేరికతో మరింత బలం చేకూరిందని టిడిపి శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి.

## యూసీసీ మత సామరస్యానికి ముప్పు : పఠాన్ ఖాజా పీర్



కడప వైద్యవిభాగం, జులై 7, ప్రభాతవార్త: బీజేపీ యూనిఫాం సివిల్ కోడ్ (యూసీసీ) ద్వారా సమాజంలో విభజనను సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని యూసీసీ అమలు కేవలం ముస్లింలపైనే మత సమూహాలపై కూడా ప్రభావం చూపుతుందని టీడీపీ ఇన్‌ఛార్జి ఖాజాపీర్ వ్యాఖ్యానించారు. అనేక కమ్యూనిటీలు, ముఖ్యంగా మైనార్టీ కమ్యూనిటీలు యూనిఫాం సివిల్ కోడ్‌ను మత స్వేచ్ఛకు తమ హక్కులను అతిక్రమించినట్లని ఒక ఉమ్మడి కోడ్ తమ సంప్రదాయాలను నిర్లక్ష్యం చేస్తోందని మరియు ప్రభావితం చేయబడే నియమాలను విధిస్తుందని ఆయన మీడియాతో తెలిపారు.

## డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలు

### రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన వైస్‌ఛాన్సలర్, రిజిస్ట్రార్



వైవీయూ జులై 07, ప్రభాతవార్త కడప నగరంలోని డాక్టర్ వైయస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ విశ్వవిద్యాలయంలో దివంగత నేత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా 50 మంది పైగా విద్యా ర్థులు అధ్యాపకులు రక్తదానం చేశారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకున్నా అందరూ హృద యాల్లో నిలుచున్నారన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఈ.సి సురేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ భౌతికంగా దూరమై 14 ఏళ్ల యినా ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచి పోయారంటే అది ఎంత సూపరి పాలనో అర్థం చేసుకోవచ్చని అన్నారు. ఈ యూనివర్సిటీకి వైయస్సార్ పేరు పెట్టడం ఎంతో సంతో షమన్నారు. ఆయన జన్మదిన సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నా రు. పది మంది ప్రాణాలను కాపాడే గొప్ప కార్యక్రమం అన్నారు. కార్యక్ర మంలో డిప్యూటీ రిజి స్టర్ రాజేష్ కుమార్ రెడ్డి, అధ్యాపక అధ్యపకేతర సిబ్బం ది, విద్యార్థినీ విద్యా ర్థులు, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## గవర్నర్‌ను కలిసిన వైవియు విసి ఆచార్య చింతా సుధాకర్



వైవీయూ జులై 07, ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్‌ను వైయస్సార్ జిల్లా యోగి వేమన విశ్వవిద్యాలయ ఉపకుల పతి ఆచార్య చింతా సుధాకర్ గురు వారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆచార్య చింతా సుధాకర్ ఉపకులపతి అయిన సందర్భంగా తొలి సారిగా రాష్ట్ర గవర్నర్ వైవియు కులపతి అయిన అబ్దుల్ నజీర్‌కు పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తనపై విశ్వాసంతో వైవియు ఉప కులపతిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆదివాసీల అభ్యున్నతికి ఆధునిక విద్య

### - ప్రిన్స్ వంజా



కడప వైద్యవిభాగం, జులై 7, ప్రభాతవార్త: విద్యాదానం అన్నిటికన్నా గొప్పది. విద్యావంతులు ఆ దేశ పురోగతికి పునాదులు బడిపిల్లలకు ప్రారంభ దశలోనే సరైన విద్య అందిస్తే వారు అనేక రంగాలలో కీర్తి గడిస్తారని ఇటీవల ఝార్ఖండ్ రాష్ట్రంలోని ఖుంటీ జిల్లా, తిర్ల గ్రామంలో ఆర్గోల్ వంజా మేరీ చారిటబుల్ ట్రస్ట్ (ఏవీఎం చారిటీస్) వారి ఆధ్వర్యంలో నడుస్తున్న మార్నింగ్ బెల్స్ స్కూలులో జరిగిన ఒక కార్యక్రమంలో ఆ సంస్థ ఫౌండర్ ఛైర్మన్ ప్రిన్స్ జెడ్ఎ వంజా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎన్ని ఇబ్బందులైన ఓర్చి ఆదివాసీలకు నాణ్యమైన విద్య అందించడానికి కావాల్సిన వసతులు కల్పించడంలో తమ సంస్థ ఎప్పుడు వెనకాడదని వచ్చే విద్య సంవత్సరం నుంచి ఆదివాసీల సాంప్రదాయాలను కాపాడే కళలను తమ బోధనలో చేర్చబోతున్నామన్నారు. కొరతలు ఉన్నచో సంస్థ యాజమాన్యానికి తెలియజేయాలని సూచించారు.

## 11రకాల సేవలపై జగనన్న సురక్ష



పెద్దమండ్యం జూలై 7 ప్రభాతవార్త శుక్రవారం మండలంలోని సిగొల్లపల్లె, ముసలికుంట గ్రామ పంచా యితీలలో జగనన్నసురక్ష కార్యక్ర మాన్ని నిర్వహించారు. ప్రభుత ్వం ప్రజలకు ఎలాంటి కష్టం లేకుండా తక్ష ణమే 11సేవా కార్యక్రమాలను అంది స్తూంది. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ఎంపిడివో శ్రీధర్ వివరించారు. కార్యక్రమంలో ఎంపిపి పూర్ణచంద్రికా రమేష్, వైస్‌ఎంపిపి చంద్రా రెడ్డి, సర్పంచ్ కంటి విశ్వనాధరెడ్డి, ఎంపిటీసి చంద్రా, ప్రకాష్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## రైతులు గడ్డి విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలి

వీరబల్లి జులై 07, ప్రభాతవార్త ప్రభుత్వం రైతుల కోసం పశువుల మేత కొరకు గడ్డి విత్తనాలను 75 శాతం సబ్సిడీతో మంజూరు చేసినట్లు వెటర్నరీ లైవ్ స్టాక్ అసిస్టెంట్ జయప్రకాష్ తెలిపారు ఆయన శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రైతుల కొరకు మట్లి గ్రామపంచాయతీలో ప్రభుత్వం 1000 కేజీల మొక్కజొన్న (గడ్డి ) విత్తనాలను మంజూరు చేసినట్లు తెలిపారు . ఈ విత్తనాలను పశువుల రైతులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా రైతులు బయట కొనాలంటే ఐదు కేజీలు కలిసి రూ.340లు ఖరీదువుతుందన్నారు అయితే ప్రభుత్వం ఐదు కేజీల విత్తనాలను కేవలం రూ.85లకే ఇవ్వడం జరుగు తుందన్నారు ఈ విత్తనాల గడ్డి వాడడం వల్ల పాల ఉత్పత్తి శాతం పెరగడం మాత్రమే కాకుండా వెన్న శాతం కూడా పెరుగుతుందన్నారు. పశు వులు ఆరోగ్యంగా ఉంటాయన్నారు. ఈ విషయాలు రైతుల దృష్టిలో పెట్టుకొని ఈ గడ్డి విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఒప్పంద ఆచార్యుల సమస్యలను పరిష్కరించాలి

### ఒంటేరు శ్రీనివాసులరెడ్డి



ప్రొద్దుటూరు అర్బన్, జులై 07, ప్రభాతవార్త రాష్ట్ర వ్యాప్తంగా వివిధ విశ్వ విద్యాలయాల్లో పనిచేస్తున్న ఒప్పంద ఆచార్యుల సమస్యలను పరిష్కరించి వారి సర్వీసును క్రమబద్ధీకరించాలని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. యోగివేమన విశ్వవిద్యాలయం అనుబంధ ఇంజ నీరింగ్ కళాశాల ఆవరణలో మూడు రోజులుగా జరుగుతున్న నిరసన కార్య క్రమంలో పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ దేశవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాలు నాణ్యమైన విద్యను అందించి విద్యాభివృద్ధికి పాటుపడాలనే ఉద్దేశంతో ఉన్నాయని, అయితే అక్కడ పనిచేస్తున్న ఒప్పంద ఆచార్యులకు మాత్రం సరైన సౌకర్యాలు కల్పిం చడం లేదని చెప్పారు. విద్యార్థులను తీర్చిదిద్దేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న ఆచా ర్యుల సమస్యలు విస్మరిస్తే విద్యాభివృద్ధి ఎలా సాధ్యమవుతుందన్నారు. కావున జీవో 110ను అమలు చేసి సాధ్యమయినంత త్వరగా వారిని క్రమబద్ధీక రించాలని ఆయన డిమాండు చేశారు.

## ముతుకూరులో దోమల నివారణ మందు పిచికారి



వేంపల్లె, జూలై 7, ప్రభాతవార్త : వేంపల్లె మండలంలోని తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ముతుకూరులో శుక్రవారం దోమల నివా రణ మందు పిచికారి చేయించారు. డ్రైడే సందర్భంగా సబ్‌యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి నిల్వలున్న నీటి తొట్టెలలో అబేట్ పిచికారి చేసి మలేరియా, డెంగ్యూ వ్యాధుల అవగాహన కోసం ర్యాలీ నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సబ్‌యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ దోమ కాటు కు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని, జ్వరాలు వస్తే వెంటనే రక్తపరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరు దోమతెరలు వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు భాస్కర్, లక్ష్మిదేవి, సీహెచ్‌వో మాలతి, ఆశ కార్యకర్త సరస్వతి పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయాన్ని ఎస్‌డబ్ల్యూపిసి కేంద్రాలను పరిశీలించిన డిపిఓ



రామాపురం జులై 07, ప్రభాతవార్త మండలంలోని సుద్దమల్ల పంచాయతీ భయ్యారెడ్డి గారి పల్లి గ్రామ సచివాలయాన్ని. చెత్త నుంచి సంపద కేంద్రాన్ని శుక్రవారం అన్న మయ్య జిల్లా పంచాయతీ అధికారి ధనలక్ష్మి సందర్శిం చారు ఈ సందర్భంగా ఆమె గ్రామ సచివాలయంలోని సిబ్బందిని వాళ్ల పని తీరు గురించి కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమే గ్రామం లో ఉన్న అంగ న్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. విధి నిర్వహణ గురించి సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం చెత్త నుండి సంపద కేంద్రాన్ని సందర్శించి పరిశీలిం చారు. గర్భిణులకు పౌష్టికాహారం గురించి తెలియ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కమలాదేవి సిబ్బంది ధనుం జయ రెడ్డి ఐసిడిఎస్ సూపర్వైజర్ అంగన్వాడి టీచర్ పాల్గొన్నారు.

## తెలంగాణ తరహాలో ప్రతి రైతుకు రూ.10వేలు అందించాలి

### రైతు సంఘం డిమాండ్



రామాపురం జులై 07, ప్రభాతవార్త తెలంగాణ ప్రభుత్వం తరహాలో ఆంధ్రప్రదేశ్ రైతులకు కూడా ప్రతి రైతుకు ఎకరాకు పదివేలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముంగిమల్ల రంగారెడ్డి డిమాండ్ చేశారు శుక్రవారం రాచపల్లి పంచాయతీ కార్యదర్శికి బిందుకు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రంలో ప్రతి రైతు 2.45 లక్షల రూపాయలు రుణభారంతో ఉన్నారన్నారు దేశంలో రైతు ఆత్మహత్యలతో మన రాష్ట్రం మూడో స్థానంలో ఉందన్నారు వీరిలో అత్యధిక కులాలు పేద రైతులు ఉండటం శోచనీయమన్నారు రైతులు కౌలు రైతులందరిని ఆదు కునేందుకు రాష్ట్రంలో ప్రతి రైతుకు ఎకరానికి రూ.10000లు సాగుసాయం అందించాలని ఏపీ రైతు సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు రైతులు ఆత్మహత్యలను నివారించడానికి రెండు ఎకరాల వరకు సాగు చేస్తు న్న ప్రతి రైతుకు రూ.20వేల వరకు పెట్టుబడి సాయం ఇవ్వాలని వారు డిమాం డ్ చేశారు రెండు ఎకరాలకు పైబడిన వారందరికీ ప్రతి ఎకరాకు రూ.10, 000ల చొప్పున పెట్టుబడి సాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి అంజి రాయచోటి మండల కార్య దర్శి చాన్ రాచపల్లి పంచాయతీ మదన వెంకటరామిరెడ్డి రైతులు పాల్గొన్నారు.

## సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జెసి



రామాపురం జూలై 07, ప్రభాతవార్త మండలంలోని హసనాపురం పంచా యతీ పప్పిడిగారి పల్లి గ్రామ సచివాల యాన్ని శుక్రవారం అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ పర్మాన్ అహ్మద్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ సచివా లయ రికార్డులను పరిశీలించారు సిబ్బంది పనితీరును గ్రామ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చే అర్జీదారులకు సచివాలయాల్లోనే పరిష్కరించాలన్నారు. ఒకవేళ ఇక్కడ పరిష్కరిష్కరించ లేకపోతే మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని సిబ్బందికి ఆయన సూచించారు. ఇబ్బంది సమయపాలన పాటించాలని ఆయన అన్నారు. జగనన్నసురక్ష కార్య క్రమంలో పలు సమస్యల పై వచ్చేఅర్జీదారులకు మెరుగైన సేవలు అందించి వారి సమస్యలను సర్వీస్ రిజిస్టర్ లో నమోదు చేసి అర్జీదారులకు రసీదులు ఇచ్చి వెంటనే సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తాసిల్దార్ అరవింద కిషోర్. ఎంపీడీవో హైదర్ వల్లి. గ్రామ కార్యదర్శి ఓబులమ్మ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తనదైన శైలిలో దూసుకెళ్తున్న ఖాజీపేట నూతన ఎస్ఐ రాజరాజేశ్వర్‌రెడ్డి



ఖాజీపేట జూలై 07, ప్రభాతవార్త ఖాజీపేట నూతన ఎస్సైగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ రాజ రాజేశ్వర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తొలి రోజు నుండే ట్రాఫిక్ క్రమ బద్ధీ కరణపై ప్రత్యేక దృష్టి సారించారు. ఎన్నో సంవ త్సరాల నుండి ఖాజీపేట గాంధీ బొమ్మ సెంటర్ నుండి బీచువారి పల్లె రోడ్డు వరకు వాహనదారు లు అడ్డదిడ్డంగా వాహనాలను పార్క్ చేసి ట్రాఫిక్ విఘాతం కలిగిస్తున్నారు. అలాగే ఖాజీపేట గాంధీ బొమ్మ సెంటర్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు అస్తవ్య స్తంగా ఉన్న ట్రాఫిక్‌ను తొలిరోజు నుండే క్రమబద్ధీకరిస్తున్నారు. నూత న ఎస్ఐ గారికి మండలంలో పలు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. ఇసుక అక్రమ రవాణా గ్యాంబ్లింగ్, బెట్టింగ్ లాంటి అసాంఘిక కార్యక్రమాలు. బాలికల ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్ దగ్గర ఆకతాయిల ఆగడాలను అరికట్టవలసిందిగా ప్రజలు కోరుకుంటున్నారు.

## ఏపీఐఐసీ లేఅవుట్‌లో ఆక్రమణలు తొలగింపు



పీలేరు, జూలై 07 ప్రభాతవార్త: స్థానిక ఏపీఐఐసీ లే అవుట్‌లో అక్రమంగా మూడవ విడత ఇచ్చిన లేఅవు ట్‌లో అనుమతులు లేని 34 పునాదులను తొలగించినట్లు స్థానిక తహశీల్దారు ధనుం జయ,రెడ్డెప్ప, సురేష్‌కుమార్, వీఎస్ కిరణ్ లు తెలిపారు. ఏపీఐఐసీ లేఅవుట్‌లో అక్రమ నిర్మాణాలు ఉంటే తప్పక తొలగి స్తామని తహశీల్దారు దనుంజయ తెలిపారు. ఎవరు అక్రమణలకు పాల్పడవద్దన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళకు తీవ్రగాయాలు



ఖాజీపేట జులై 07, ప్రభాతవార్త ఖాజీపేట బస్టాండ్ సర్కిల్లో శుక్రవారం నాడు రోడ్డు దాటుతున్న చంచంపల్లి ఎల్లమ్మ(55) అనే మహిళను ప్రొద్దుటూరు నుంచి కడపకు వెళ్లే ఆర్టీసీ అద్దె బస్సు ఢీకొనడంతో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి సదరు మహిళ ఆమె భర్త ఇరు వురు స్థానిక అయ్యప్ప స్వామి గుడి దగ్గర వాచ్మెన్‌గా పని చేయుచున్నారు. మహిళను చికిత్స నిమిత్తం హుటాహుటిన 108 అంబు లెన్స్ నందు రిమ్స్‌కి తరలించారు.

## ఎస్‌ఆర్ఐటీ విద్యార్థుల ప్రతిభ



ప్రొద్దుటూరు క్రైం, జులై 7, ప్రభాతవార్త: ఏపీఎస్‌బీ టెట్ వారు మే, జూన్ నెలలో మొదటి సంవత్స రం పాలిటెక్నిక్ విద్యార్థులకు నిర్వహించిన పరీక్షా ఫలితాలలో సాయిరాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాల పాలిటెక్నిక్ విద్యార్థులు సివిల్‌లో ప్రయాగుణ, మహమ్మద్ బాషా, ఈఈఈ నందు కిరణ్ కుమార్, వెంకట కల్యాణ్, బార్గవి, ఈసీఈ నందు నాగసుచరిత, పవిత్ర, ఆఫ్రిన్ భాను, 2వ సంవత్సరం విద్యార్థులు సివిల్‌లో మహ్మద్ హుసేన్, ఈఈఈ నందు మహేశ్వరి, రాజేశ్వరి, సూర్య కల్యాణ్, ఈసీఈ నందు కిరణ్మయి, లక్ష్మీ రస్మిక, శివ ఇంద్రాణి, మెకానికల్‌లో నాగసుమంత్, హరీష్, 3వ సంవత్స రంలో పద్మావతి, డి.నజీర్ బాషా విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి అత్యు త్తమ శాతం నమోదు చేశారని కళాశాల ప్రిన్సిపల్ పాండు రంగన్‌రవి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్‌ప్రెసి డెంట్ వీర కుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డా.ఎ. వెం కటేశ్వర్‌రెడ్డి, అకాడమిక్ డీన్ సుబ్బారెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

## వైకాపా పాలనలో రవాణారంగం కుదేలు



వేంపల్లె, జూలై 7, ప్రభాతవార్త :

వైకాపా పాలనలో రాష్ట్రంలో రవాణా రంగం కుదేలైందని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్. తులసిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికే వాహనాల త్రైమాసిక పన్ను పొరుగు రాష్ట్రాల కంటే ఏపీలో 30శాతం ఎక్కువగా ఉందన్నారు. పెట్రోలు, డీజిల్ ధరలు పొరుగుల రాష్ట్రాల కంటే ఏపీలో లీటరుకు రూ.5 నుండి రూ.12వకు అధికంగా ఉన్నాయన్నారు. వైకాపా ప్రభుత్వం గ్రీన్ ట్యాక్స్‌ను రూ.200 నుండి రూ.20వేలకు పెంచిందన్నారు. రోడ్లు అధ్వాన్నంగా ఉండడం వల్ల వాహనాలను తరచూ మరమ్మతులు చేయాల్సి వస్తోందన్నారు. టైర్లు, స్పేర్‌పార్ట్స్ ధరలు పెరిగాయన్నారు. ఇన్సూరెన్సు ప్రీమియం పెరిగిందన్నారు. రవాణా ఛార్జీలు పెరిగి నిత్యావసర ధరలు పెరుగుతాయన్నారు. రవాణా వాహనాల త్రైమాసిక పన్నును పెంచుతూ జారీ చేసిన జీవో 31ను వెంటనే ఉపసంహరించుకోవాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

## రాహుల్ గాంధీపై పెట్టిన అక్రమ కేసు ఎత్తివేయాలి

రాయచోటి, జూలై 7ప్రభాతవార్త:



రాహుల్ గాంధీపై పెట్టిన అక్రమ కేసు ఎత్తి వేయాలని నిరసనగా రాయచోటి నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు ఎస్.అల్లాబకాష్ (సిఎల్పీ) ఆధ్వర్యంలో రాయచోటి బంగ్లా సమీపంలో గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మాట్లాడుతూ రాహుల్ గాంధీపై బిజెపి పెట్టిన అక్రమ పరువు నష్టం కేసులో గుజరాత్ హైకోర్టు స్టే ఇవ్వవపోవడం బాధాకరమన్నారు. ప్రతిపక్ష నాయకులపై దేశవ్యాప్తంగా బిజెపి అక్రమ కేసులు పెట్టి వేధించడం శోచనీయమని, బిజెపి తాటాకు చప్పుడులకు కాంగ్రెస్ పార్టీ భయపడదని పేర్కొన్నారు. రాహుల్ గాంధీపై అక్రమ కేసులు విషయంమై సుప్రింకోర్టును ఆశ్రయిస్తామని బిజెపి నియంతృత్వ, అవినీతి, అక్రమాలకు ఎదురోడ్డి పోరాడుతున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు.కార్యక్రమంలో సమన్వయకర్త ఖదీర్, మంజు నాత, నరేష్, చెన్నకృష్ణ, దినకర్, మంజునాథ, నరేష్, చెన్నకృష్ణ, దివకర్, రమణమ్మ, రఫీక్, వెంకటేశ్వర్లు, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

## భవనాన్ని పరిశీలించిన ఛైర్మన్



దువ్వూరు, జూలై 7, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరులోని తెలుగు గంగ బంగ్లాలో సహకార బ్యాంకు శాఖ ఏర్పాటు చేసేందుకు భవనాన్ని నిర్మించేందుకు ఛైర్మన్ యూస్సీ రాణి శుక్రవారం పరిశీలించారు. దువ్వూరులో సహకార బ్యాంక్ నిర్వహించేందుకు భవనాన్ని కేటాయించాల్సిందిగా సహకార సిబ్బంది జిల్లా కలెక్టరును కోరగా కలెక్టర్ తెలుగు గంగ బంగ్లాలోని పాత తహసీల్దారు కార్యాలయాన్ని వినియోగించుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం సహకార బ్యాంక్ అద్దె భవనంలో కొనసాగుతోంది. పాత తహసీల్దార్ కార్యాలయం సహకార బ్యాంకుకు అనుకూలంగా ఉందా, మరమ్మతులు చేయాల్సి ఉందా అని పరిశీలించారు. ఇంజినీరింగ్ అధికారులతో చర్చించి శాఖ అమలుకు చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే సహకార సంఘాలలో ఉన్న సభ్యులందరూ తాము తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలని రుణాలు పొందేందుకు వీలుంటుందన్నారు. దువ్వూరు సహకార సంఘం కొత్త ఇన్‌ఛార్జి సీఈవోగా రామ్మోహన్‌ను నియమించామని ఇక్కడ పనిచేస్తున్న రమణారెడ్డి పదవీవిరమణ పొందారన్నారు. రైతులందరూ రామ్మోహన్‌ను సంప్రదించి రుణాలు చెల్లించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, లీగల్ అడ్వైజర్ సహదేవరెడ్డి, బ్యాంక్ ఛైర్మన్ సుబ్బారెడ్డి, రవీంద్రారెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలన వైసిపితోనే సాధ్యం

రైల్వేకోడూరు రూరల్, జూలై 7 ప్రభాతవార్త



సుపరిపాలన వైసిపికే సాధ్యమని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని పగ డాలపల్లెలో ప్రజల అవసర ని మిత్తం దాదాపు 12 లక్షల రూపాయలతో వీధి రోడ్లు నిర్మాణానికి ఆయన భూమిపూజను నిర్వహించారు. ఈ సందర్భంగా సుపరిపాలన, అభివృద్ధి, సంక్షేమం అనే అంశాలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని ఆయన అన్నారు. జగనన్న సురక్ష, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలు ప్రజల్లో నూతన ఒరవడిని సృష్టించాయని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమంలో జగన్ చేస్తున్న అభివృద్ధిని ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు కాపీ కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని వారు పేర్కొన్నారు. ఇంటింటికి వెళ్లి మీకు పథకాలు అందుతున్నాయా అని అడిగితే మహిళలు చూపిస్తున్న ఆదరణ అద్భుతమని అన్నారు. ప్రతిపక్ష నాయకులు పనికిమాలిన ప్రకటనల తో కాలయాపన చేస్తున్నారని, ప్రజలకు మంచి చేసే ప్రభుత్వాన్ని ప్రజలు కోరు కుంటున్నారన్నారు. భవిష్యత్తులో ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైసిపికి తిరుగులేని మెజారిటి వస్తుందని ఎమ్మెల్యే కొరముట్ల ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, రాజారెడ్డి, మల్లు క్రిష్ణారెడ్డి, మార్కెట్‌కమిటి ఛైర్మన్ సుబ్బరామరాజు,సుదర్శన్‌రాజు,జగడంపల్లె ప్రజలు, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష పథకంతో ప్రయోజనం

దువ్వూరు, జూలై 7, ప్రభాతవార్త:



ప్రజల సమస్యలు పరిష్కారానికి జగనన్న సురక్ష పథకం ఎంతో ప్రయోజనకరమని మండల ప్రత్యేక అధికారి ఓబులేసు నందన్ అన్నారు. శుక్రవారం చిన్నసింగనపల్లె గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష పథకాన్ని ప్రారంభించి మాట్లాడుతూ గతంలో ఏ సర్టిఫికెట్ కావాలన్నా కార్యాలయాల చుట్టూ తిరిగే వారని ఆసమస్య పరిష్కారానికే ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. 11 రకాల సర్టిఫికెట్లు ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు. సుమారు 134 సర్టిఫికెట్లు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో నాగేంద్రబాబు, ఎంపీటీసీ ప్రభావతి, సర్పంచ్ మల్లికార్జున, కార్యదర్శి ఆనందరావు, వైకాపా నాయకులు శంకర్‌రెడ్డి, పద్మనాభరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీమా అడిగిన పాపానికి అన్నదాతలపై కేసులా.. - పర్వీన్ తాజ్



బి.కొత్తకోట, జులై 7, ప్రభాతవార్త:

కష్టపడి చెమటోడ్చి పది మందికి అన్నం పెట్టే అన్నదాతలు తమ పంటల బీమా అడిగినందుకు నేటి అరాచక జగన్ ప్రభుత్వం వారిపై అక్రమ కేసులు పెట్టి వేధించడం సిగ్గుపడాల్సిన విషయమని రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్ఎం పర్వీన్ తాజ్ తూర్పారపట్టారు. శుక్రవారం ఆమె స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో నష్టపోయిన పంటలకు బీమా అడిగిన రైతులపై కేసులు బనాయించడం జగన్ ప్రభుత్వ అహంకారానికి రైతు వ్యతిరేక పోకడలకు నిదర్శనమన్నారు. నాడు చంద్రబాబునాయుడు పాలనలో రైతులకు కష్టం వచ్చిన ప్రతిసారి బాసటగా నిలిచి విపత్తులు, కరవు సమయాల్లో రైతులను ఆదుకోవడం జరిగిందని గుర్తు చేశారు. గత ఏడాది ఒర్రైతులకు పంట బీమా ఎంత కట్టారు; ఎంత మందికి పరిమారం చెల్లించాఇరో వెంటనే శ్వేత పత్రం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తేయాలని వారికి క్షమాపణ చెప్పి పంట బీమా చెల్లించి దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు డ్రిప్ పరికరాలు పంపిణీతో పాటు ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు ఆర్థిక సాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆమె వెంట చావిడి కిట్టన్న, పట్టా చంద్రమోహన్‌రెడ్డి, ప్రభాకర్, మదార్ సాబ్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

– బిజెపి బద్వేల్ ఇన్‌ఛార్జ్ ఉట్టి శ్రీనివాసులు



పోరుమామిళ్ళ రూరల్, జులై 7ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీకి ముస్లిం మైనార్టీల పట్ల ఎటువంటి వివక్ష ఉండదని వారి అభివృద్ధి కోసం, ఉన్నతి కోసం బిజెపి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని బిజెపి బద్వేల్ అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ ఉట్టి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. కొన్ని రాజకీయ పార్టీలు వారి స్వార్థం కోసం, మైనార్టీల ఓట్ల కోసం, ఆ రాజీకయ పార్టీల మనుగడ కోసం బిజెపి పట్ల అసత్య ప్రచారాలు చేస్తూ ముస్లిం సోదరులను అయోమయానికి గురి చేస్తున్నారన్నారు. భారతీయ జనతా పార్టీ అధికారం చేపట్టినప్పుటి నుండి ఈరోజు వరకు అన్ని రంగాల్లో కూడా అభివృద్ధి చెంది, ప్రపంచ దేశాలలో సైతం అత్యున్నతమైన గౌరవాన్ని పొందుతూ, అనేకమైనటువంటి ముస్లిం దేశాలు కూడా జయహోభారత్ జయహో మోడి అంటూ ప్రశంసించపడుతూ ప్రపంచలో పెద్దన్నయ్య పాత్ర పోషిస్తుందన్నారు.

## వైభవంగా కనకదుర్గమ్మ అమ్మవారికి విశేషపూజలు

శాకంబరీ దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ అమ్మవారు



బద్వేల్ అర్బన్, జులై 7ప్రభాతవార్త:

బద్వేల్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణంలో వెలసిన శ్రీ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దేవాలయంలో ఆషాడమాసం పురస్కరించుకొని శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులు వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్ సబ్ జైల్ సూపర్డెంట్ శ్రీహరి వడ్లపూడి నాగభూషణం సుబ్బరాజా తో పాటు పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను అంగరంగ వైభవంగా నిర్వహించారు అనంతరం కనకదుర్గమ్మ అమ్మవారి గుడి ఉత్సవం కార్యక్రమాన్ని కనుల పండగగా నిర్వహించారు భక్తులందరూ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకొని కయా కర్పూరం సమర్పించుకుని తమ మొక్కలను తీర్చుకున్నారు అమ్మవారిని దర్శించుకునేందుకు విచ్చేసిన భక్తులందరికీ ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలాజీ మెడికల్ స్టోర్ మేడ చంద్రశేఖర్ పెసల సుబ్రహ్మణ్యం పైడిమర్రి సుదర్శన్ పబ్బతి సాయి వసంత లక్ష్మి సుదీప్తి పబ్బతి సత్యనారాయణ శ్రీదేవి నాగేంద్ర తోపాటు విశేష సంఖ్యల భక్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

దువ్వూరు, జూలై 7, ప్రభాతవార్త:

దువ్వూరుకు సమీపంలోని ఆంజనేయస్వామి దేవాలయం వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దస్తగిరి అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. దస్తగిరి టీవీఎస్ స్కూటరులో పోతుండగా మరో ద్విచక్ర వాహనంలో వస్తున్న ఇద్దరు ఢీకొన్నారు. దీంతో దస్తగిరి కింద పడి తలకు గాయాలయ్యాయి. అతన్ని చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో మెరుగైన చికత్స కోసం కర్నూలు తరలించినట్లు బంధువులు తెలిపారు. సంఘటనా స్థలాన్ని దువ్వూరు పోలీసులు పరిశీలించారు.

## గుండెపోటుతో హెడ్‌కానిస్టేబుల్ మృతి

శివప్రసాద్ కుటుంబంలో ఒకరికి పోలీసుశాఖలో ఉద్యోగం



రాజంపేట అర్బన్, జులై 7 ప్రభాతవార్త

మన్నూరు పోలీసుస్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కంటా శివప్రసాద్ గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. శుక్రవారం రాత్రి శివ నిద్రించిన తర్వాత ఉదయం ఎంతసేపటికి లేవకపోవడంతో కుటుంబ సభ్యులు చూసేసరికి అప్పటికే మరించినట్లు తెలుస్తోంది. వెంటనే ఈ సమాచారం జిల్లా ఎస్పి ఆర్.గంగాధర్‌రావు దృష్టికి వెళ్లింది. తక్షణం రాజంపేట డిఎస్పి విఎన్‌కె చైతన్య సాయినగర్‌లో నివాసం ఉంటున్న శివప్రసాద్ ఇంటికి వెళ్లి ఆయన భార్య గౌరిని పరామర్శించారు. శివప్రసాద్ భార్య, పిల్లలను ఓదార్చారు. తక్షణ సహాయం కింద 25 వేల రూపాయల నగదును ఆమెకు అందజేశారు. అనంతరం జిల్లా ఎస్పి శివప్రసాద్ ఇంటికి చేరుకున్నారు. శివప్రసాద్ పార్థివదేహానికి నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం వచ్చేలా కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం నుండి రావాల్సిన అన్ని బెనిఫిట్స్ త్వరగా అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మన్నూరు ఎస్ఐ బత్సవత్సలం, అన్నమయ్య జిల్లా పోలీసు అసోసియేషన్ సభ్యులు బి.వెంకటయాదవ్, ఎస్.రాజేష్, జి.లక్ష్మీకర్, జి.హుస్సేన్, మన్నూరు పోలీసులు పాల్గొన్నారు. అనంతరం సాయంత్రం పోలీసు లాంచనాలతో శివప్రసాద్ అంత్యక్రి యలు జరిగాయి. శివప్రసాద్‌కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. స్వస్థలం కడప కాగా రాజంపేటలోనే గత కొంతకాలంగా ఉంటున్నారు.

## డిఎల్‌పిఒగారూ! కోడూరు గ్రామ పంచాయతి సమస్యను పరిష్కరించండి

వేడుకుంటున్న సిబ్బంది

రైల్వేకోడూరు, జులై 7 ప్రభాతవార్త

రైల్వేకోడూరు గ్రామ పంచాయతీలో గత రెండు రోజులుగా అధికారి నియంత్రత్వ పోకడను తట్టుకోలేక కిందిస్థాయి సిబ్బంది వాటర్‌మెన్, బిల్‌కలెక్టర్‌లు, సిబ్బంది పూర్తిస్థాయిలో 2వ రోజు కూడా విధులు గైర్హాజరైనట్లు కొంతమంది సిబ్బంది విలేకరులకు సమాచారం ఇచ్చారు. సంబంధిత డిఎల్‌పిఒ గారూ! కోడూరు పంచాయిలో జరుగుతున్న లుక లుక పంచాయతిని పరిష్కరించి ఆదుకోవాలని సిబ్బంది డిఎల్‌పిఒను వేడుకుంటున్నారు.

## ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

లక్కిరెడ్డిపల్లె, జులై 7, ప్రభాతవార్త:



జనవరి 1కంతా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ రెడ్డన్న పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో మండలంలోని బీఎల్‌ఓలు, సూపర్‌వైజర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ రెడ్డన్న మాట్లాడుతూ 1.1. 2024కు 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతీ యువకులు తమ ఓటరును ఆయా గ్రామాల పరిధిలోని పోలింగ్ బూతులలో నమోదు చేసుకునే అవకాశం ఉన్నందున తప్పక వారి ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు ఉన్న వారు వారి ఓటరును మరొక చోటికి మార్చుకునే అవకాశం కూడా ఉందని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు శేఖర్, సమ్మత్‌ఖాన్, బీఎల్‌ఓలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌సిపి బెహ్రాయిన్ కన్వీనర్‌గా బాలరామరాజు



సుండుపల్లి, జులై 7ప్రభాతవార్త:

గుంత రాచపల్లి రాయవరం టి. సుండుపల్లి మండలం అన్నమయ్య జిల్లాకు చెందిన బాలరామ రాజు స్వతహాగా వై.యస్.ఆర్ కుటుంబ అభిమాని లా చదివి ఎంబిఏ చేశారు. ఈయన గత 21 సంవత్సరాల నుండి బెహ్రాయిన్ లో ఉన్నారు. కొన్ని సంవత్సరాలులు ఇతర కాంపెనీలలో పని చేసుకుంటూ గత 6 సం:లుగా స్వంత కాంట్రాక్ట్ కంపెనీ ప్రారంభించి సొంతంగా కాంట్రాక్ట్ పనులు చేసుకుంటున్నారు. ఈ మధ్యనే వైకాపా గ్లోబల్ కన్వీనర్ మేడపాటి వెంకట్ ఏపిఎన్ఆర్‌టిఎస్ ఆధ్వర్యములో బెహ్రాయిన్ లో టిటిడి కల్యాణ కార్యక్రమానికి బెహ్రాయిన్ వెళ్ళినప్పుడు బాలరామ రాజు వెంకట్ గారితో బెహ్రాయిన్ లో వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ కొరకు పని చేస్తాను చెప్పడం ద్వారా గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్‌తో మాట్లాడి పార్టీ అధిష్టానానికి బెహ్రాయిన్ కన్వీనర్ గా బాలరామ రాజు పేరు సూచించారు. ఈ సందర్భముగా బాలరామ రాజు మాట్లాడుతూ నాపై నమ్మకంతో బెహ్రాయిన్ కన్వీనర్‌గ నియమించినా ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి, సహాకరించిన రాజ్యసభ సభ్యులు, పార్టీ ప్రధాన కార్యదర్శి వి. విజయసాయి రెడ్డి, ప్రధాన సలహాదారులు సజ్జల రామకృష్ణ రెడ్డి, వైకాపా ఎన్ఆర్ఐ గ్లోబల్ కన్వీనర్ మేడపాటి వెంకట్, గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్‌కి, రాజంపేట ఎంపీ పి. మిధున్ రెడ్డి, రాజంపేట శాసన సభ్యులు మేడామల్లికార్జున రెడ్డి, జడ్పీ ఛైర్మన్ ఏ. అమర్నాథ్ రెడ్డి, అన్నమయ్య జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు జి. శ్రీకాంత్ రెడ్డిలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అధిష్టానం నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్లోబల్ కన్వీనర్ వెంకట్ సలహాలతో గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ అధ్వరములో 2024 సార్వతిక ఎన్నికల సమయములో బెహ్రాయిన్ కమిటీ సభ్యులతో కలిసి రాష్ట్రానికి వచ్చి పార్టీ అభ్యర్థుల కొరకు ప్రచారం చేస్తానని తెలిపారు.

## దొంగతనాలు చేసుకోమంటారా... తలెత్తి రైతులాగా గర్వంగా బ్రతకమంటారా!

రాయచోటి, జులై 7ప్రభాతవార్త:



రాయచోటి కలెక్టర్ కార్యాలయం ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో షికారి పాలెంకు చెందిన గిరిజనులు శుక్రవారం అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సామూహిక నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు విశ్వనాథ నాయక్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి మాట్లాడుతూ షికారి పాలెం గిరిజనులు గువ్వల పట్టుకోమంటారా దొంగతనాలు చేసుకోమంటారా తలెత్తి రైతులాగా గర్వంగా బ్రతకమంటారా ప్రభుత్వం అధికారులు తేల్చాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్, డిఎఫ్ఒ ఆధ్వర్యంలో క్షేత్ర స్థాయిలో తనికీలు నిర్వహించినా గిరిజనులకు న్యాయం జరగడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భారత రాజ్యాంగ బద్ధంగా అటవీ హక్కుల చట్టప్రకారం ఆర్ ఒ ఎఫ్ ఆర్ పట్టాలు ఇచ్చి షికారు పాలెం తాండా గిరిజనులను ఆదుకోవాలని కోరారు. తాము రైతులమం టూ గిరిజనులు తలెత్తుకు జీవించాలన్న, వారి జీవితాలు ఆర్థికంగా బలడాలన్న ,వారి జీవన విధానంలో మార్పు రావాలాన్న రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గిరిజన కుటుంబా నికి మూడు ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గిరిజనులకు న్యాయం చేయకపోతే ఆమరణ నిరాహార దీక్షలు చేపడతామన్నారు. ప్రభుత్వం దిగిరాని పక్షంలో కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వేలమంది గిరిజనులతో రాయచోటి అటవీ ప్రాతంలో ఎర్రజండాల తో భూ పోరాటం చేసి గిరిజనులకు భూములు పంచుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో షికారి పాలెం గిరిజనులు భారీగా పాల్గొన్నారు.

## అర్హులకు పథకాలు చేరేలా చూడడమే జగనన్న సురక్ష

ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి



నందలూరు, జులై 7 ప్రభాతవార్త

నందలూరు మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ పంచాయతిలోని సచివాలయం-2, 3లో సర్పంచ్ జంబు సూర్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ఉన్న అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు అందేలా చూడాలనే ఉద్దేశ్యంతో గ్రామస్థాయి నుండి వాలంటీర్‌లు ప్రతి ఇంటికి వెళ్లి వారితో కలిసి మాట్లాడాలని అర్హులుగా ఉండి పథకాలు అందనివారిని గుర్తించి అందేలా చూడాలని ఉద్దేశ్యంతో సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావున ప్రతిఒక్కరు వారి సమస్యను నేరుగా వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొని పరిష్కరించుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు నాయనపల్లి అనుదీప్, జిల్లా వక్ఫ్‌బోర్డు ప్రధాన కార్యదర్శి అమీర్, మండల కోఆప్షన్ సభ్యులు కలీమ్, వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి సుధాకర్, సౌమిత్రి, సుబ్బారెడ్డి, ఎంపిడిఒ సౌభాగ్యం, తహశిల్దారు వైఎస్ సత్యానంద్, డిప్యూటి తహశిల్దారు మోహన్‌కృష్ణ, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ సుశీల్, పంచాయతి కార్యదర్శి రాజేంద్రప్రసాద్‌రెడ్డి, విఆర్ఒ చంద్రశేఖర్‌రాజు, సచివాలయ సిబ్బంది, ప్ర జలు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో సత్వర సేవలు

ఎమ్మెల్యే నవాజ్‌బాషా



సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే

మదనపల్లె, జులై 7 ప్రభాతవార్త :

జగనన్న సురక్షతో సత్వర సేవలు అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. శుక్రవారం నియోజకవర్గంలోని రూరల్ మండలం దుబ్బిగానిపల్లె, మున్సిపాలిటి పరిధిలోని 12, 13, 15, 16 వార్డుల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమాలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నవాజ్‌బాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. నెలరోజులు పాటు నిర్వహించే కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. 11రకాల సేవలను ప్రజలకు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల పథకాల పేరుతో ప్రజలకు సంక్షేమ పథకాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అర్హులుగా ఉండి పథకాలు పొందని వారు ధరఖాస్తు చేసుకుంటే వెంటనే మంజూరు చేయడం జరుగుతుందన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు ఉచిత సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌ఛైర్మెన్‌లు జింకా చలపతి, నూర్ అజాం, కౌన్సిలర్లు ఫర్జానాఫాఫి, రామక్రిష్ణారెడ్డి, రాధ, ఖాజా, కమీషనర్ ప్రమీల, డిఈ శిరీష, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తక్షణమే ఎస్సై కానిస్టేబుల్ అభ్యర్థులకు ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహించాలి

– డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని



బద్వేల్ అర్బన్, జులై 7ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సై కానిస్టేబుల్ అభ్యర్థులకు ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహించాలని లేనిపక్షంలో చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని, రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం స్థానిక బద్వేల్. డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీవో కార్యాలయం లో ఉన్న ఏవో రమణమ్మ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది ఆంధ్రప్రదేశ్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ ద్వారా 6100 కానిస్టేబుల్ 411 ఎస్సై పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి ఈ ఏడాది జనవరి 22వ తేదీన పోలీస్ కానిస్టేబుల్,ఎస్సై అభ్యర్థులకు ప్రిలిమ్స్ పరీక్షలు నిర్వహించింది. కానీ ఇప్పటివరకు ఫిజికల్ ఈవెంట్స్ మాత్రమే నిర్వహించలేదన్నారు వాస్తవానికి మార్చి 14న ఈవెంట్స్ నిర్వహించాల్సి ఉండగా అప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికలు ఉండటంతో వాయిదా వేశారన్నారు అప్పటినుండి ఇప్పటివరకు దాదాపు ఆరు నెలలు గడుస్తున్న ఈవెంట్స్ వాయిదా వేస్తూనే ఉన్నారు ఆయన అట ప్రభుత్వం గానీ ఇటు పోలీసు అధికారులు స్పందించకపోవడం దారుణం అన్నారు ఈ నోటిఫికేషన్ లో జైల్ వార్డెన్ పోస్టు ప్రస్తావనే లేదు అన్నారు దాదాపు నాలుగు సంవత్సరాలు తర్వాత పోలీసు నోటిఫికేషన్ విడుదలైన తక్కువ పోస్టులతో నోటిఫికేషన్ రావడంతో నిరుద్యోగులు తీవ్ర నిరాశ గురయ్యారు ఇప్పుడు ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహించకుండా జాప్యం చేస్తూ నిరుద్యోగులను మరింత మోసం చేస్తున్నారన్నారు న్యాయ ఇతర టెక్నికల్ సమస్యలు ఏవైనా ఉంటే దాన్ని ప్రభుత్వం చొరవ చేసి పరిష్కారం చేయాలి తప్ప దాన్ని అడ్డుపెట్టుకొని నిరుద్యోగులను బలి చేయడం ఎంతవరకు న్యాయం అన్నారు మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు పాదయాత్రలో సంవత్సరానికి పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల్లో 600 పోస్టులను విడుదల చేస్తామని చెప్పి అనేక హామీలు ఇచ్చారు కానీ అధికారంలోకి వచ్చిన ఇప్పటివరకు నాలుగు సంవత్సరాలు దాటిన తర్వాత కేవలం 6,51 పోస్టులను విడుదల చేశారు కానీ వదిలిన వాటికైనా ఇప్పటికీ ఈవెంట్స్ పెట్టకపోవడం దుర్మార్గం అన్నారు తక్షణమే అర్హత పొందిన అభ్యర్థులకు ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహించాలన్నారు లేనిపక్షంలో నిరుద్యోగులతో చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కే నాగేంద్రబాబు, సిఐటియు నాయకులు హరి, డివైఎఫ్ఐ పట్టణ నాయకులు గంగనపల్లి నాగార్జున ,ఎస్కే. మస్తాన్ షరీఫ్, జీవి రమణారెడ్డి, ఎస్ కే ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లపాకలో ముగిసిన బ్రహ్మోత్సవాలు



రాజంపేట అర్బన్, జులై 7 ప్రభాతవార్త

పదకవితా పితామహుడు అన్నమాచార్యుని జన్మస్థలి తాళ్లపాకలో గత వారం రోజులుగా జరుగుతున్న శ్రీ సిద్దేశ్వరస్వామి, శ్రీ చెన్నకేశవస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. కామాక్షి సమేత సిద్దేశ్వరస్వామి, శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామికి ఘనంగా వసంతోత్సవం జరిగింది. అనంతరం అన్నమయ్య ద్యాన మందిరం వద్ద టిటిడి వేదపండితులు త్రిశూల స్నానం, శ్రీ చక్రస్నానాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. సిద్దేశ్వరస్వామి ఆలయం, చెన్నకేశవస్వామి ఆలయంలో ధ్వజావరోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పురుషోత్తంరెడ్డి బాధ్యతలు



చిట్వేలి, జులై 7 ప్రభాతవార్త

జిల్లా పరిషత్ చిట్వేలి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పురుషోత్తంరెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. లక్కిరెడ్డిపల్లె మండలం నందు జీవశాస్త్ర ఉపాధ్యాయులుగా ఉన్న తాను పదోన్నతిపై చిట్వేలికి ప్రధానోపాధ్యాయులుగా వచ్చినట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజల సహకారంతో విద్యార్థుల అభివృద్ధి కోసం తనశక్తి వంచన మేరకు కృషి చేస్తానని అన్నారు. క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన విద్యను పిల్లలందరికి అందిస్తామని తెలిపారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పదో తరగతి ఉత్తీర్ణత శాతాన్ని అధికంగా సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రధానోపాధ్యాయులు ఎబిఎన్ ప్రసాద్, ఉపాధ్యాయులు చంద్రయ్య, యుగంధర్, దుర్గరాజు, రాజశేఖర్, నవీన్‌కుమార్, సుభాష్ చంద్రబోస్, వెంకటసుబ్బయ్య, గాయత్రి, లక్ష్మీకళావతి, సుహాసిని, విజయలక్ష్మి, స్కూలు కమిటి ఛైర్మన్ రెడ్డమ్మ, కమిటి సభ్యులు,బోధనేతరసిబ్బంది కిరణ్, స్వాతి పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల్లో స్వామివారికి పుష్పయాగం



నందలూరు, జులై 7 ప్రభాతవార్త

నందలూరులోని శ్రీ సౌందర్యవల్లి సమేత సౌమ్యనాథస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం అట్టహాసం సౌమ్యనాథస్వామి వారి పుష ్పయాగం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గోవిందనామాలు ఉచ్చరిస్తూ సాగిన కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో స్వామికి తిరుమల తిరుపతి దేవస్థానం నుండి చాలా రకాల పుష్పాలతో అలంక రించారు. ఎంతో అద్భుతంగా సాగిన కార యక్రమంలో భక్తులకు కన్నులవిందు చేశా యి. ఆలయ అధికారులు దిలీప్, భక్తులు పెద్ద